నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వనపర్తి

శనివారం 18 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 18, 2023 | WANAPARTHY | పేజీలు PAGES : 12



నాగర్‌కర్నూల్‌లో సిద్ధమవుతున్న సభావేదిక

# రేపే దళపతి రాక

- నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల జిల్లాల్లో గులాబీ బాస్ కేసీఆర్ పర్యటన
- మధ్యాహ్నం అలంపూర్, కొల్లాపూర్, సాయంత్రం నాగర్‌కర్నూల్, కల్వకుర్తిలో..
- నాలుగు చోట్ల ప్రజా ఆశీర్వాద సభలు
- జన సునామీని తలపించేలా మీటింగ్‌లు
- ఏర్పాట్లలో నిమగ్నమైన అభ్యర్థులు, పార్టీ శ్రేణులు
- 22న మహబూబ్‌నగర్‌కు ప్రగతి ప్రదాత

9

గులాబీ దళపతి రాకతో ఉమ్మడి జిల్లా పరవశించనున్నది. నాగర్‌కర్నూల్, జోగుళాంబ గద్వాల జిల్లాలో ఆదివారం ప్రగతి ప్రదాత, సీఎం కేసీఆర్ పర్యటించనున్నారు. మధ్యాహ్నం అలంపూర్, కొల్లాపూర్, సాయంత్రం నాగర్‌కర్నూల్, కల్వకుర్తిలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభలకు హాజరుకానున్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థుల గెలుపునకు నిర్వహించనున్న ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొననున్నారు. అధినాయకుడికి జేజేలు పలికేందుకు శ్రేణులు సన్నద్ధమవగా.. లక్షల సంఖ్యలో జనసమీకరణ, ఏర్పాట్లలో అభ్యర్థులు, నాయకులు నిమగ్నమయ్యారు. జననేతకు నీరాజనం పలికేందుకుగానూ జన సునామీని నాలుగు సెగ్మెంట్లకు తీసుకురానున్నారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్‌రెడ్డి, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, జైపాల్ యాదవ్ అన్నీ తామై వ్యవహరిస్తున్నారు. పోలింగ్‌కు ఇంకా 12 రోజుల సమయం మాత్రమే ఉండడంతో కనీవినీ ఎరుగని రీతిలో పర్యటనను సక్సెస్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. కాగా 22న పాలమూరుకు సీఎం కేసీఆర్ రానున్నారు. అన్ని పార్టీల ముఖ్య నాయకుల పర్యటనతో రాజకీయం వేడెక్కింది. ఈ తరుణంలో ముఖ్యమంత్రి పర్యటన ప్రాధాన్యతను సంతరించుకున్నది.

- మహబూబ్‌నగర్, నవంబర్ 17 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)



నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణంలో సభ నిర్వహణకు కొనసాగుతున్న ఏర్పాట్లు



ఎన్నికల సామగ్రి పంపిణీ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

## ఎన్నికల సామగ్రి పంపిణీ చేయాలి

- కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్
- చిట్యాల వద్ద డిస్ట్రిబ్యూషన్ సెంటర్, ఈవీఎం స్ట్రాంగ్ రూం పరిశీలన

12

## నేడే అలంకారోత్సవం

- కొనసాగుతున్న కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు
- భక్తుల రాకతో పులకించిన కాంచనగుహ
- పట్టువస్త్రాలు సిద్ధం చేసిన చేనేతలు
- ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్న ఆభరణాల ఊరేగింపు

వివరాలు 8లో..



## ప్రగతి మెరవాలంటే.. కారు గెలవాలే..

- మరోసారి ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తా..
- బంగారు తెలంగాణే బీఆర్‌ఎస్ ప్రభుత్వ లక్ష్యం
- రైతన్నలను కండ్లల్లో పెట్టుకొని చూసుకుంటున్నాం
- 50 ఏండ్ల అధికారంలో కాంగ్రెస్ ఏం చేసింది?
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- పెబ్బేరు, శ్రీరంగాపురం మండలాల్లో ప్రచారం
- గులాబీ గూటికి చేరిన 350 మంది నాయకులు

వివరాలు 12లో..

'మరింత ప్రగతి మెరవాలంటే.. కారు గెలవాలే.. వనపర్తిలో జరిగిన ప్రగతిని చూసి ప్రజలు మరోసారి ఆదరిస్తే మరింత అభివృద్ధి చేసి తీరుతాం.. బంగారు తెలంగాణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అహర్నిశలు శ్రమిస్తున్నారు. రైతన్నలను కండ్లలో పెట్టుకొని ప్రభుత్వం చూసుకుంటుంది. 50 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏం చేసింది.. ఎలక్షన్లు వచ్చే సరికి అది చేస్తాం.. ఇది చేస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇవ్వడం సరికాదు.. ప్రజలు మీ మాటలు నమ్మే పరిస్థితిలో లేరు. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం'.. అని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం పెబ్బేరు, శ్రీరంగాపురం మండలాల్లో మంత్రి ముమ్మర ప్రచారం చేపట్టారు. అనంతరం మంత్రి సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన 350 మంది నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు.

- పెబ్బేరు/ శ్రీరంగాపురం, నవంబర్ 17



శ్రీరంగాపూర్ మండలంలో ప్రచారంలో భాగంగా మాట్లాడుతున్న మంత్రి, వృద్ధుడితో మాట్లాడుతున్న మంత్రి నిరంజన్‌రెడ్డి